TIMES OF VARTHA (17-04-2025)MAD_times of varha main (13-2).qxd 4/17/2025 7:41 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 17 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 260 పేజీలు 08 వెల : 6/-


## అనుమతులు లేకుంటే జైలుకే..

- కంచ గచ్చిబౌలిలో చెట్లు కొట్టేసేముందు సుప్రీం మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారా?
- అనుమతులు లేకుండా చెట్లు నరికినట్లు తేలితే సిఎస్‌జైలుకు వెళ్లాల్సి వస్తుంది
- పర్యావరణ పునరుద్ధరణ ప్రణాళిక సమర్పించాలి
- ప్రైవేటు భూముల్లో చెట్లు నరికినా తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరిక
- చెట్ల నరికివేతకు తగిన పద్ధతి పాటించలేదని సాధికార కమిటీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ :** కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతంలోని వంద ఎకరాల విధ్వంసం వల్ల ఇక్కట్లపాలైన వన్యప్రాణులను రక్షించేందుకు తక్షణచర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ వన్యప్రాణి వార్డెన్ ను ఆదేశించింది. జింకలతో కలిసి ఎత్తయిన భవనాలు నిర్మించలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. కంచ గచ్చిబౌలి ప్రాం తంలో ఒక్క చెట్టును కూడా నరికివేయరాదని జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎజి మ సీహ్ లతో కూడిన ధర్మాసనం తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలో అటవీ నిర్మూలనను రాష్ట్రప్రభుత్వం సమర్థించుకుంటే, దానికి కా రకులైన అధికారులను అదే స్థలంలోని తాత్కాలిక జైలుకు పంపేలా సుప్రీంకోర్టుద్వా రా ఆదేశాలు జారీ కాగలవని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు. చెట్లను నరికివేయడం మాని, తాము చేపట్టిన కార్యాచరణను కోర్టుకు వివరించాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీని ధర్మాసనం ఆదేశించింది. రాజ్యాంగం ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు పర్యావరణం,

మిగతా 2లో..

## సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలి మెట్టు

- విస్తరణకు నాంది పలికిన నైనీ గని ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు
- యావత్తు తెలంగాణకు గర్వకారణం 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో
- ఇది సువర్ణాధ్యాయం ఒడిశాలోని నైనీ గనిని వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క
- భవిష్యత్ తరాలకు బంగారుబాట : ఎక్స్ వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి



5లో..

"సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు."

## ఎమ్మెల్సీగా దాసోజు ప్రమాణం



- తొలుత గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి
- హాజరైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మ్ంరత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు
- రాజకీయ పునర్జన్మ ప్రసాదించిన కేసీఆర్: దాసోజు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ఆధ్వర్యంలో శాసనమండలి వేదికగా దాసోజు ప్రమాణం చేశారు. తొలుత గన్‌పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి బీఆర్ఎస్ పక్షనేత మధుసూదనాచారి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావుగౌడ్, మల్లారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్‌రెడ్డి, యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్‌రెడ్డి, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, భిక్షమయ్యగౌడ్, బాల్క సుమన్, నేతలు గజ్జెల నగేశ్, గెల్లు శ్రీనివాస్‌యాద్, ఆంజనేయగౌడ్, కిశోర్‌గౌడ్, జయసింహ, సుమిత్రానంద్, కుర్వ విజయ్, సతీశ్, శుభప్రద్ పటేల్, రంగినేని అభిలాశ్, నర్సిరెడ్డి, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి దాసోజుకు శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. గత 18 ఏండ్లుగా రాజకీయ కార్యకర్తగానే ఉన్న తనకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి రాజకీయ పునర్జన్మ ప్రసాదించారని పేర్కొంటూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం నాంపల్లిలోని రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ దుర్మార్గ పాలనను అంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం

- తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల విషయం కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సహజమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే కంచ గచ్చిబౌలి భూములపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తమది కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి



కుట్ర పన్నుతున్నట్లుగా భావిస్తున్నామని అనుమానం వ్యక్తం చేశారు.

## రాజస్థాన్ రాయల్స్‌పై ఢిల్లీ విజయం

**న్యూఢిల్లీ :** ఢిల్లీ క్యాపిటల్స్ సూపర్ విక్టరీ సాధించింది. బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ ఆరు బంతుల్లో రెండు వికెట్లు కోల్పోయి 11 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ మరో రెండు బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేధించింది. నాలుగు బంతుల్లో 12 పరుగులు చేసి సూపర్ విక్టరీ సాధించింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ పొరెల్ 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 49 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కరుణ్ నాయర్ ఈసారి ఖాతా తెరవకుండానే రనౌట్‌గా వెనుదిరిగాడు. రాహుల్ 38 పరుగులు సాధించాడు. ధాటిగా ఆడిన స్టబ్స్ 18 బంతుల్లోనే రెండు సిక్స్‌లు, 2 ఫోర్లతో 34 పరుగులు చేశాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన అక్షర్ పటేల్ 14 బంతుల్లోనే 34 పరుగులు సాధించాడు. అశుతోష్ శర్మ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ బ్యాటర్లు నితేశ్ రాణా(51), యశస్వి జైశ్వాల్(51), సంజుసామ్‌సన్(31)లు రాణించడంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేశారు.






## భూభారతికి ప్రత్యేక ఫార్మాట్‌లో దరఖాస్తులు

**నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

భూభారతి కోసం ప్రత్యేక ఫార్మాట్‌లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజు ప్రజలకు ఇవ్వనున్నట్టు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలి పారు. గురువారం సచివాలయంలో భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భూభారతి చట్టం అమలుకు శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని వెల్లడించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నారాయణ్ పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్‌ను తానే స్వయంగా ప్రారంభించనున్నట్టు ఆయన వెల్లడించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**



గాంధారి మండల కేంద్రంలోనీ అంగన్వాడి కేంద్రంలో ఈరోజు నిర్వహించిన సమావేశంలో సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లుల కు పోషకాహారం తీసుకో వడం ద్వారా ఆరోగ్యమైన జీవితాన్ని ఆనందించవచ్చని, బాలింతలు ప్రస వానంతరం మురుపాలను పుట్టిన బిడ్డకు గంటలోపు అందించాలని తద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మొదటి 100 రోజులు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధపోషకాహారం తినిపిస్తూ తల్లి పాలు కొనసాగించాలని బరువు తక్కువగా ఉన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ చెక్ అప్ చేయించాలని సరైన పోషకాహారం తోనే మంచి ఆరోగ్యం ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోసిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ భారతి, అంగన్వాడి టీచర్ అనిత మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి**

గాంధారి మండలంలోని సోమారాం తాండ గ్రామ పంచాయతీ పరిధి లో బుధవారం రోజు ఆవుసుల కుంట తాండ లో NRGSఫండ్స్‌తో రూ.10 లక్షలతో 260 మీటర్ల సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటిసి శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరుశురాం,వస్రం ,గణేష్, సంతోష్, దేవి, బలిరం ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తహసిల్దార్ రేణుక చవన్‌కు నాగ్లూర్ గ్రామస్తుల వినతి

**అక్రమంగా చెరువు నుండి మట్టి తరలింపును ఆపండి..**

**టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి**



గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో గల ఊట చెరువు నుంచి గ్రామానికి చెందిన కొందరు భూస్వాములు అక్రమంగా మట్టిని తవ్వి అమ్ము కుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మట్టి తవ్వకం ఆపాలని గ్రామంలో తీర్మానం చేసిన గ్రామంలోని కొందరు భూస్వాములు మాపియా తో కలిసి చెరువు నుంచి మట్టిని తవ్వేస్తున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత ఎనిమిది రోజులుగా అక్రమంగా మట్టిని తవ్వి లక్ష రూపాయలు అర్జించారని గ్రామస్తులు ఆరోపిస్తూ బుధవారం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి తాసిల్దార్ రేణుక చావన్ కు ఫిర్యాదు చేశారు. చెరువు భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసే వరకు మట్టి తవ్వకం ఆపాలని ఇరిగేషన్ ఏ ఈ కి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు ఇరిగేషన్ ఏఈ తో వాగ్వాదానికి దిగారు. ఏ ఈ ఆ సమర్ధత వల్లే ఎనిమిది రోజులుగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. తహసిల్దార్ కల్పించుకొని సర్వే చేసి హద్దులు నిర్ణయించే వరకు మట్టి తీసేది లేదని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు.

## బోర్లం ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం నుండే కృత్రిమ మేధస్సుతో పాఠ్యాంశాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



ప్రాథమిక దశ నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కంప్యూటర్ లను ఉపయోగించి కృత్రిమ మేధస్సుతో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కోడింగ్, డికోడింగ్, గణితం,మరియు ఇంగ్లీష్ విషయాలను బోదిస్తున్నారు. బాన్సువాడ మండలం లోని కేవలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో మాత్రమే ఈ అంశాలను బోధించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులలో చురుకుదనం, సమస్య సాధన, కంప్యూటర్ మీద అవగాహన పెంచుకోవడం, వెనుకబడిన విద్యార్థులు కూడా కంప్యూటర్ ద్వారా విషయాలు సులువుగా, ఆనందంగా నేర్చుకోవడం ,ఎంతో ఉపయోగకరంగా ఉండడం వల్ల చదువుకోవడం రాసుకోవడంపై ఆసక్తిచూపడం జరుగుతుంది. ఉపాధ్యాయుడు అయ్యాల సంతోష్ అన్నారు.

## అనుమతులు లేకుంటే జైలుకే..

(మొదటి పేజీ తరువాయి)..

జీవావరణ శాస్త్ర పరిరక్షణకోసం ఎటువంటి కఠినమైన ఆదేశాలనైనా జారీ చేయగలదని ధర్మాసనం హెచ్చరించింది. గతంలో చండీగఢ్ లోని సుఖ్నా సరస్సును రక్షించేందుకు భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టును సుప్రీంకోర్టు నిలిపివేసిన విషయాన్ని న్యాయమూర్తులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కన ఉన్న భూమిలో పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడం వల్ల ప ర్యావరణానికి అపార నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పర్యావరణం, జీవావరణశాస్త్ర పరిరక్షణకు ఇది పెద్ద అడ్డంకి కాగలదని పేర్కొంది. ఆ ప్రాంతంలో చెట్లను నరికి వేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎందుకు తొందరపడుతోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించారు.

# ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించాలి

- తాగునీటి సరఫరా, సన్న బియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి
- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి
- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం
- ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ప్రజా పాలనతో కూడిన తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. సన్న బియ్యం పంపిణీ, తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, తాగునీటి సరఫరా, మార్కెటింగ్, పౌర సరఫరాలు, హౌసింగ్, భూభారతి తదితర శాఖల అమలు తీరుపై మంత్రి సమగ్ర చర్చ జరిపారు.

**తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి...**

ప్రస్తుత వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. స్థానికంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో బోరుబావులు అద్దెకు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలలో, ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. అధికారులు వాస్తవ నివేదికలు ఇవ్వాలని, తాము క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతామని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను పక్కగా పర్యవేక్షిస్తూ, సంబంధిత నీటి పథకాల నిర్వహణ జరుపుతున్న ఏజెన్సీలకు పక్కగా లెక్కింపులతోనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ గ్రిడ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తికి ప్రతీరోజూ కనీసం వంద లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో 150 లీటర్ల చొప్పున నీటి సరఫరా జరగాలన్నారు. ఆర్మూర్ పట్టణానికి అమృత్ పథకం కింద 43 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, రోడ్డు నిర్మాణాలు, మరమ్మతు పనులు సక్రమంగా చేపట్టకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కాంట్రాక్టర్లను విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి జూపల్లి కలెక్టర్ కు సూచించారు.

**ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేయడం అభినందనీయం...**

పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ.., జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని, నిజామాబాద్ జిల్లా నుంచి ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ తదితర జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేస్తుండడం అభినందనీయం అని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు.

ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం అయిన వెంటనే రైతులకు పూర్తి వివరాలతో రసీదులు అందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. తాగునీటి సరఫరా, ధాన్యం అమ్మకం వంటి అంశాలలో ప్రజలకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి..**

కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని, ఎక్కడైనా అవినీతి అక్రమాలకు తావిస్తే రికవరీ చేయిస్తామని మంత్రి తేల్చి చెప్పారు. కనిష్టంగా 400 స్క్వేర్ ఫీట్లు, గరిష్టంగా 600 స్క్వేర్ ఫీట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు.

**సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పరిరక్షించాలి...**

సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, రేషన్ డీలర్ల ఖాళీలను నెల రోజుల్లోపు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, అన్ని రేషన్ దుకాణాలకు సరైన నిష్పత్తిలో కోటా కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని, మండల, గ్రామ స్థాయిలో రైతులతో సదస్సుల నిర్వహణ కోసం నిర్ణీత షెడ్యూల్ ఖరారు చేసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల భారం ఉన్నా వాగ్దానాలను అమలు చేస్తున్నాం : మంత్రి జూపల్లి కృష్ణారావు

**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో మంత్రి చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.., స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంపు, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత, ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు.

షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేస్తూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు వారికి చెక్కులు అందేలా ఏర్పాట్లు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఎవరు కూడా కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఫోన్ కు చెక్కు మంజూరీ సమాచారం అందుతుందని సూచించారు.

**ఆర్మూర్ నియోజకవర్గంలోని 459 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్... కలెక్టర్**

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., ఆర్మూర్ నియోజకవర్గంలోని 459 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 4.59 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన**

జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద రూ. 3 కోట్లతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

# 1949లో ఆవిర్భవించిన ఏబీవీపీ ఎన్నో సేవా కార్యక్రమాలు

- జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్
- ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఉచిత బోధన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




1949 సంవత్సరంలో ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉందని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో కవిత కాంప్లెక్స్ లోని ఎస్ఎస్ఆర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఉచిత పాలిటెక్నిక్ బోధన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిఇఓ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ఉచిత మెటీరియల్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద విశిష్టమైన విద్యార్థి సంస్థ విద్యార్థులలో దేశభక్తి జాతీయ భావాలు పెంపొందిస్తూ ఎంతోమంది దేశభక్తులకు స్ఫూర్తిగా నిలిచిందనీ, విద్యార్థి సంఘాలు అంటే కేవలం ఆందోళన అనే సాంస్కృతి 1949లో ఏబీవీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ కార్యక్రమాల్లో భాగంగా పాలిటెక్నిక్ ఉచిత బోధన తరగతిలో నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇందూరు విభాగ్ ప్రముఖ రెంజర్లా నరేష్ మాట్లాడుతూ 1982లో కేవలం రెండు కేంద్రాలలో ప్రారంభమైన ఈ బోధన తరగతులు నేడు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అనేక కేంద్రాలలో బోధన తరగతులు అందిస్తూ వేలాదిమంది విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేరుస్తుందన్నారు. 21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు ఓటు హక్కు ఉండాలని కొట్లాడి పోరాడి సాధించిన ఘనత ఏబీవీపీ కి ఉందన్నారు. దేశంలో ఏడు వేల స్థలాల్లో ఏబీవీపీ విద్యార్థుల కోసం సమాజం కోసం నిరంతరం పనిచేస్తూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్, ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్, ఇందూరు జిల్లా వ్యవస్థ ప్రముఖ సురేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు వెంకటకృష్ణ, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, ఉచిత పాలిటెక్నిక్ తరగతుల కన్వీనర్ సాయి రంజిత్, బాలకృష్ణ, సునీల్, రాకేష్, అభినవ్, సాత్విక్, గోపి, రాజ్, గణేష్, నవీన్, రంజిత్, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ జిల్లా జడ్జి కుంచాల సునీతను నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ సాయ రెడ్డి, మాణిక్ రాజు ఆధ్వర్యంలో కలసి పుష్ప గుచ్ఛాలు అందచేసి కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. అదేవిధంగా న్యాయవాదుల సమస్యలను వివరించారు. దీనికి జిల్లా జడ్జి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు దిలీప్, సురేష్, సంయుక్త కార్యదర్శి ఝాన్సీ రాణి, కోశాధికారి నారాయణ దాస్, మహిళ ప్రతినిధి రమాదేవి, గ్రంథాలయ కార్యదర్శి శ్రీమాన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-04-2025


# సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి జూపల్లి

## పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్కారం తవ్వన్న, ఆయన ఉమ్మడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, మీ లాంటి ఉమ్మడి కుటుంబాలను చూడటం, మీతో కలిసి భోజనం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి కుటుంబాల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అహ్మద్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, ఇతర, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు..
## పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సహకార సంఘాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి వరదయ్య అన్నారు. సొసైటీలలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని బుదవారం తహసిల్దార్ విఠల్ కు వినతి పత్రం అందజేశారు. బోధన్ సహకారం సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని తహసిల్దార్ కి వివరించారు. సొసైటీ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు.పూర్తి స్థాయిలో దాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బండారి గంగాధర్, లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

# ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో పిల్లలకు కంటి పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ ఏడవ అంగన్వాడి సెంటర్లో బుధవారం ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో పిల్లలకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా తల్లులకు డాక్టర్లు పలు సూచనలు చేశారు. పిల్లలకు ఫోన్లు ఇవ్వకూడదని కంటికి ఎఫెక్ట్ అవుతుందని అన్నారు. 50 మంది పిల్లలను పరీక్షించి వారికి మందులు రాసి ఇచ్చారు. కంటి సమస్య తీవ్రంగా ఉంటే పిల్లలకు తామే ఆపరేషన్ చేయిస్తామని అన్నారు. డాక్టర్ మహమ్మద్ అలీ, అంగన్వాడీ టీచర్ మహాదేవి, కవితా, సంధ్యా పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పీ.ఎస్.ఆర్, కే.బి.ఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్‌లో బాన్సువాడ వాస్తవ్యులు ఏసీపీ మంత్రి సుదర్శన్ కుమార్తె శృతి వివాహ వేడుకల్లో బుధవారం పాల్గొన్న మాజీ మంత్రి, ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన వెంట తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ , తదితరులున్నారు.

# మంత్రి జూపల్లికి ఘన స్వాగతం, గౌరవ వందనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదేవిధంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఫ్లవర్ బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు బృందంచే ఆయన గౌరవ వందనాన్ని లాంఛనంగా స్వీకరించారు.

# 24న జిల్లా కబడ్డీ సంఘ కార్యవర్గ సమావేశం

## జిల్లా సంఘం కార్యదర్శి గంగాధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘ అధ్యక్షులు ఆమిధ్యాల లింగయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు ముప్కాల్లోని భూదేవి ఇండోర్ స్టేడియంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏజెండా లోని అంశాలపై చర్చించి తీర్మానాలు చేస్తారన్నారు. కావున కార్యవర్గ సభ్యులందరూ ఈ సమావేశం కోసం తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఎజెండా అంశాలు : 2023 - 2024 సంవత్సర కాలంలో వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచిన అసోసియేషన్ అండ్ ఎస్జీఎఫ్ కబడ్డీ క్రీడాకారులకు సన్మానం. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలోని కబడ్డీ క్రీడాకారుల సౌకర్యార్థం మరొక కబడ్డీ మ్యాట్ ను కొనుగోలు చేయాలనే విషయంలో అభిప్రాయ సేకరణ. అధ్యక్షుని అనుమతితో వివిధ మండలాలను పటిష్ట పరిచేందుకు తగు చర్యలు తీసుకోవడం. జిల్లా కబడ్డీ సంఘ రేఫరీసు బోర్డును ఏర్పాటు. జిల్లాలో కబడ్డీ పట్ల ఆసక్తి ఉన్న పీడీలు, పీఈటీలకు రిఫ్రెషర్ కోర్స్ సంఘ పక్షాన అందించాలని చర్చ. ఇతర అన్య విషయాల అభిప్రాయ సేకరణ, చర్చ ఉంటున్నన్నారు. ఈ సమావేశానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సకాలానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపి

● ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతూ, రాజకీయం పేరుతో చట్టాలను దుర్వినియోగం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, మంద తిరుమల్ రెడ్డిలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శామ్ పిట్రోడాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఛార్జిషీట్ దాఖలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, అన్ని రాష్ట్రాల్లోని జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసన తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపినిచ్చిన నేపథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కోల్ బెల్ట్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వానికి, ఈడి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్, లక్ష్మణ్, తిరుమల్ రెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర సంస్థల అధికారాలను బిజెపి దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. భారతదేశ ప్రజాస్వామ్యానికి అవమానంగా, రాజకీయం పేరుతో చట్టాలను ముసుగు చేసుకుని, ప్రతిపక్ష నాయకులపై దాడులు కొనసాగుతున్నాయని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లపై ఏ 1, ఏ 2 లుగా చార్జ్ షీట్ దాఖలు చేయడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రాజకీయంగా ప్రేరేపితమైనదని స్పష్టమవుతుందని తెలిపారు. ఆ సంస్థ ఆర్థిక లావాదేవీల్లో ఎలాంటి అక్రమం జరగలేదని ఇప్పటికే పలు విచారణల్లో తేలిందని, అయినా ఆర్థిక నేర నిరోధక సంస్థను (ఈడి) బిజెపి ప్రభుత్వం రాజకీయ రీత్యా దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ఈ చర్యలు పూర్తిగా కాంగ్రెస్ నాయకులను కలుషితపరచాలనే కుట్ర పూరితంగా సాగుతున్నాయని ఆరోపించారు. ఈడి చేస్తున్న దాడులు చట్టపరమైన అవసరంతో కాకుండా, రాజకీయ ప్రతీకారంతో నడిపిస్తున్న దాడులుగా పరిగణించాలన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి అని, స్వేచ్ఛాయుత భావప్రకటనపై మచ్చలేసే చర్య అని తెలిపారు. అధికార బిజెపి తన రాజకీయ ప్రత్యర్థులను అణిచివేయడానికి, విచారణ సంస్థలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం బిజెపి వాడుకుంటోందని, ఇది రాజ్యాంగ పరిపాలనకు విరుద్ధమన్నారు. ఈ రాజకీయ ప్రతీకార ధోరణులు ప్రజల ముందే కూలిపోతాయని, భారత రాజ్యాంగం ముందు అందరూ సమానమే అని స్పష్టం చేశారు. ప్రజలు నిజాన్ని గుర్తించి, భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేడు అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయాల ముందు దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళ, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యూ లాండ్ ల్యాబరేటరీస్ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




కామారెడ్డి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన న్యూ లాండ్ లాబరేటరీ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందని కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాంలి పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న జాబ్ మేళాలు నిరుద్యోగులుఉపయోగించుకోవాలని నోడల్ అధికారి తెలిపారు. అదేవిధంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17వ తేదీన, బిచ్కుంద ప్రభుత్వం జూనియర్ కళాశాలలో 18వ తేదీనజాబ్మేళాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి షేఖ్ సలాం, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మొహమ్మద్ ఎజాజ్, శ్రీధర్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ హకీమ్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శివ, అధ్యాపకులు స్వరూప్, సమీ, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్, లైబ్రరియన్ కార్తీక్ ,న్యూ ల్యాండ్ ల్యాబరేటరీ సంస్థ ప్రతినిధులు , నిరుద్యోగులు, పాల్గొన్నారు.

# హైబ్రిడ్ మొక్కజొన్న ప్రదర్శనలో బోర్లం రైతుకు సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంలో జరిగినటువంటి హైబ్రిడ్ మొక్కజొన్న ప్రదర్శనలో సిజంట హైబ్రిడ్ సీడ్ మొక్కజొన్న పంట పండించిన రైతు గోపన్ పల్లి సాయిలు కి సిజంట కంపెనీ మేనేజర్ అఖిల, అధికారి సంతోష్ గ్రామ పెద్దలు, గ్రామ రైతుల సమక్షంలోఘనంగా సన్మానం చేయడం జరిగింది. సిజంట కంపెనీ మేనేజర్అఖిల మాట్లాడుతూ హైబ్రిడ్ మొక్కజొన్న పంట ఉత్పత్తిలో అత్యంత నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సిడ్ అని రైతులందరు ఈ సీడ్ ను వాడాలని అధిక దిగుబడి సాధించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కే. శ్రీనివాస్ రెడ్డి .బి .మోహన్ రెడ్డి, పట్లోళ్ల పర్వారెడ్డి ,రాజేశ్వర్ గౌడ్, గంగా హనుమాన్లు, దేవేందర్ రెడ్డి,సయ్యద్ జలీల్, మామయి కాశిరాం ,బోడ లక్ష్మణ్ ,మంద పోశయ్య,పుల్కంటి గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.




# సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీల నియోజకవర్గ ఇన్చార్జి నాయకులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బుధవారం వివిధ పార్టీల నియోజకవర్గ ఇన్చార్జి నాయకులతో సబ్ కలెక్టర్ కిరణ్మయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మ్ టెన్ (సెవెన్) ,డిలీట్, క్యాన్సల్, ఎవరైతే డ్రాప్ అవుట్ అయి పోయారు వారి జాబితా, ఓటు ఐడి ఉన్న వారిని ఏడు రోజులలో రన్నింగ్ చేయడం లేదా తొలగించడం వాటిపైన చర్చించడం జరిగింది. గతవారం 68 సందేహాలు ఉన్నటువంటి వాటిలో 13 మాత్రమే ఫిర్యాదు రావడం జరిగింది. మిగతా 55 పైన ఎలాంటి ఫిర్యాదు అందకపోవడంతో వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం లోని వివిధ పార్టీల నియోజకవర్గ ఇన్చార్జిలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి..



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న TPTF కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 5 డిఏలను వెంటనే విడుదల చేయాలని PRC కమిటీ నుండి రిపోర్ట్ తెప్పించుకొని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల కు వెంటనే PRC అమలు చేయాలని ఎన్నికల మేనిఫేస్టో లో చేపిన విధంగా CPS ను రద్దు చేసి OPS ను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం ను కోరారు. ఈ సమావేశంలో పిట్లం మండల శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి జిల్లా బాధ్యులు రాజశేఖర, కృష్ణ, అశోక్, విటల్ పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-04-2025



# పల్లె రాజలింగంను సన్మానించిన పుల్లెల గోపీచంద్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి, భారత్ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ మంగళవారం అభినందించారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మింటన్ అకాడమీలో గోవాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను, బ్యాట్ జాయింట్ కార్యదర్శి యువిఎన్ బాబు, బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ కార్యదర్శి కానూరు వంశీధర్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఘనంగా సత్కరించి, అభినందించారు. 35 ప్లస్ క్యాటగిరి ఎస్ అప్పారావు కాంస్య పతకం సాధించగా, 35 ప్లస్ క్యాటగిరి మహిళ డబుల్స్ లో ప్రభిను వెండి పతాకం, మిక్స్ డ్ డబుల్స్ లో కాంస్య పతాకం సాధించారు. 55 ప్లస్ క్యాటగిరిలో మిక్స్ డబుల్స్ లో ఏం కమలాకర్ రావు కాంస్య పతకం సాధించగా, 60 ప్లస్ కేటగిరి పురుషుల డబుల్స్ లో ఏవీఎస్ మూర్తి బంగారు పతకం, 60 ప్లస్ సింగిల్స్ లో వెండి, మిక్స్ డబుల్స్ లో కాంస్య పతకం సాధించాడు. 75 ప్లస్ క్యాటగిరి సింగిల్స్ లో సింగరేణి మాజీ కార్మికుడు పల్లె రాజలింగం వెండి, పురుషుల డబుల్స్ లో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, క్రీడా పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు పేరు ప్రఖ్యాతలు అందిస్తాయని, మానసికంగా శారీరకంగా, ఆరోగ్యం ఉంటారని తెలిపారు. గోవాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ లో మెడల్స్ సాధించి, విజేతలుగా నిలిచిన క్రీడాకారులను త్వరలో థాయిలాండ్ లో జరగనున్న ఇంటర్ నేషనల్ టోర్నమెంట్స్ లో పాల్గొననునట్లు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా క్రీడాకారులు శ్రమిస్తున్న తీరు అందరికి ఆదర్శం కావాలన్నారు. మాజీ కార్మికుడు పల్లె రాజలింగం మాట్లాడుతూ, సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించే క్రమంలో పదిహేను వందలకు పైగా బహుమతులు అందుకోవడం జరిగిందని, వందలాది గుర్తింపు పత్రాలు సాధించి, కోల్ ఇండియా స్థాయిలో క్రీడలో పాల్గొనని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం వివిధ దేశాల్లో ఆడే అవకాశాలు వచ్చిన పెన్షన్ డబ్బుల పై ఆధారపడే తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు కారణంగా గతంలో వెళ్ళలేకపోయినట్లు తెలిపారు. 78 ఏళ్ల వయసులో క్రీడలో నేను సైతం అంటున్న మాజీ కార్మికుడు రాజలింగం ఆశయం సంకల్పం నెరవేరాలని విదేశీ గడ్డపై విజేతగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

# 5గురు పేకాట రాయుళ్ల అరెస్ట్..

**రూ.3100నగదు, 3బైకులు,ఒక ఆటో స్వాధీనం..**

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



పేకాట ఆడుతున్న 5గురిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు.బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని చెట్ల పొదల్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక సీఐ వెంకటనారాయణ, ఎస్సై భాస్కర్ సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 5గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.3100 నగదు, 5ఫోన్లు,3ద్విచక్ర వాహనాలు,ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ స్థాయిలో ఊషులో యాసిర్ కు బ్రాంజ్ మెడల్

**మెడల్ విన్నర్ ను అభినందించిన సి పి సాయి చైతన్య**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**




జాతీయస్థాయి ఊషు ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా చెందిన మహమ్మద్ యాసిర్ అహ్మద్ బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఇటీవల చత్తీస్ గడ్ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడోత్సవాల లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లాకు చెందిన యాసిర్ అహ్మద్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బ్రాంజ్ మెడల్, ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఇంటర్నేషనల్ స్థాయిలోనూ భారత దేశం నుంచి ప్రాతినిధ్యం వంచి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు. అయితే పోలీసు శాఖలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న మొహమ్మద్ తజముల్ అహ్మద్ కుమారుడైన మహమ్మద్ యాసిర్ అహ్మద్ ఊషు క్రీడల్లో రాణించడం పట్ల పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బంది ఇదే స్ఫూర్తితో తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని సూచించారు.

# ఫ్యూచర్ లైన్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ నగరంలోని ఆర్యనగర్ లో గల ఫ్యూచర్ లైన్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ లైన్ స్కూల్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్య ప్రస్థానంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తిచేసుకుని ప్రైమరీ ఎడ్యుకేషన్లోకి అడుగిడుతున్న సందర్భంగా వారికి శుభాభివందనలు తెలియజేశారు. తమ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి సంపూర్ణ అభివృద్ధే ధ్యేయంగా తాము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిర్విరామంగా కృషి చేస్తున్నామని అన్నారు. దీనికి విద్యార్థుల తల్లిదండ్రులైన సహకారం కూడా ఉండాలని కోరారు. విద్యార్థి విద్యా జీవితంలో ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ ఎడ్యుకేషన్లోకి ప్రవేశించడమంటే మొదటి మెట్టు నుంచి రెండో మెట్టుకు చేరుకోవడం లాంటిదని, కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదివి ఇంకా ఉన్నత విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతగా ఉంటూ వారి విద్యా ప్రయాణంలో తమవంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, సంధ్య, మాధవి, సునిత, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో అగ్నిమాపక అవగాహన



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, రిలైన్స్ మార్ట్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు ఆధ్వర్యంలో అగ్నిమాపక యంత్రాలను ఏ విధంగా వినియోగిస్తారు, రిలయన్స్ మార్ట్ లో అక్కడ పనిచేసే సిబ్బందికి క్లుప్తంగా వివరించారు. అగ్ని ప్రమాదాల కు సంబంధించిన వివిధ రకాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదేవిధంగా శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**





వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని పెద్ద మల్లారెడ్డి గ్రామ సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ కోరారు. బిక్కనూర్ మండలం కంచర్లలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి సీఈఓ మోహన్ గౌడ్, డైరెక్టర్ మట్టే మైపాల్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పొగాకు బాపురెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రం, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నర్సా గౌడ్, టిఆర్ఎస్ నాయకులు తిరుపతి రెడ్డి, బిక్షపతి, స్వామి రెడ్డి, అధ్యక్షుడు ఆస రమేష్, రవి, చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి, మహేందర్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు సంతోష్ రెడ్డి, రైతులు నర్సా గౌడ్, మైపాల్ రెడ్డి, శ్రీకాంత్, సంతు, సౌందర్య గ్రామస్తులు తదితరులున్నారు.

# మందుల సామేలు ఆశీస్సులతో బర్త్ డే సెలబ్రేషన్

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంలో తుంగతుర్తి మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలకొట్ల మల్లేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు , మండల కాంగ్రెస్ నాయకులు మంగళపెల్లి నాగరాజు, మల్లెపాక చంటి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఎడపల్లి మండలానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద 1.70కోట్ల సీఆర్ఆర్ నిధులు మంజూరు చేశారని,ఇందులో భాగంగా జాన్కంపేట్ ఎస్సీ కాలనీలో రోడ్డు, డ్రైనేజి పనులు చేపట్టనున్నారని ఎమ్మెల్యే అన్నారు.అలాగే ఎడపల్లి మండల కేంద్రంలో సైతం ఎస్సీ కాలనీలో సీసీ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు.ఈమేరకు కాలనీలో తిరుగుతూ పూరి గుడిసెలో రేకుల షెడ్లలో ఉన్న పేదవారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి అక్రమాలు లేకుండా చూడాలని దీనిపై స్థానిక నాయకులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులకు,నాయకులకు సూచించారు.అలాగే తమ కాలనీలో త్రాగునీరు కలుషితమై సరఫరా అవుతున్నాయని నిత్యవసరాలకు సైతం వాడుకోవడానికి వీలు లేకుండా ఉన్నాయని ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు మొరపెట్టుకొన్నారు.స్పందించిన ఎమ్మెల్యే సమస్యను సత్వరమే పరిష్కరించాలని,బోరు మోటార్ల స్టార్టర్ల బాక్స్ లకు తాళాలు వేసి ఉంచాలని అవసరము న్నప్పుడే వాటిని వాడుకొనే విధంగా ప్రణాళికలు రూపొందించాలని స్థానిక సెక్రటరీకి సూచించారు.ఈ కార్యక్రమంలో గడుగు గంగారెడ్డి, అంతిరెడ్డి రాజిరెడ్డి, పులిశ్రీనివాస్, రామ్మోహన్, లింగం, పోలమల్కారెడ్డి, రజితయాదవ్, ఎల్లయ్యయాదవ్, నాయుడి శంకర్, కామప్ప, మాచుకూరి గంగాధర్, డల్లాసురేష్, తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాధా కిషన్ గౌడ్ తండ్రి కిష్టాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈక్రమంలో మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాధిత కుటుంబ గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయ్ గౌడ్ తల్లి ఇటీవల అకాల మరణం చెందారు.ఈ మేరకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి విజయ్ గౌడ్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్షించారు.ఇలాంటి సమయాల్లో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బిల్లా రామ్మోహన్, లింగం, కిషోర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, శ్రేణులున్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి S. లింగోటం, నేలపట్ల, మందోళ్ల గూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర A గ్రేడ్ 2320/-, B గ్రేడ్ 2300/- పొందాలని తెలియజేశారు. రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు లేకుండా శుభ్రపరుచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. తేదీ 17. 04.2025 రోజున ఉదయం 8.00 మసీదు గూడెం, 8:30 నక్కలగూడెం,9 గంటలకు పెద్ద కొండూరు, 10:30 గం॥లకు ఏఎంసీ చౌటుప్పల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంఘ అధ్యక్షులు తెలిపారు. ఆయా గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొనగలరు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే కాంటాలు వేయించగలమని తెలిపారు. కాంటాలు వేసిన బస్తాలు కేటాయించిన రైస్ మిల్లుకు పంపనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు డైరెక్టర్స్ గార్లను, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,AMC వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల వ్యవసాయ అధికారి M. నాగరాజు, PACS డైరెక్టర్స్ బో రెం నర్సి రెడ్డి, పబ్బతి వెంకటయ్య, AMC డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, చప్పిడి సంజీవరెడ్డి,ఢిల్లీ చంద్రకళ బోయ పాండు,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి,చెన్నబోయిన వెంకటేశం, గిరకంటి నిరంజన్ గౌడ్,ముప్పిడి శీను,వెలగ రాజశేఖర్ రెడ్డి,పాశం సంజీవ, బోరం ప్రకాష్ రెడ్డి, కోడెం రాములు, కొత్త పర్వతాలు, చిన్నం బాలరాజు,పబ్బతి ఆంజనేయులు,బొడిగ ఆనంద్ గౌడ్, యాట యోగానందం,బీమిడి ప్రదీప్,బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాఘవ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బాతరాజు యాదయ్య, బి ప్రతాప్ రెడ్డి, తూర్పింటి యాదయ్య, పల్చం రమేష్,కార్యదర్శి వై రమేష్, ఏఈఓ శంకరయ్య, ఆయా గ్రామాల రైతులు ఇన్చార్జులు,పి నరేష్,శ్రీశైలం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-04-2025


# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు

- ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ
- ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం
- నైనీ గని ప్రారంభం సువర్ణాధ్యాయం
- ఒడిశాలో నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి, సింగరేణి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భమన్నారు. ఈ బొగ్గు బ్లాక్ ను సింగరేణి కి కేటాయించి, తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, తాను, కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి, పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు సైతం సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్థీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

### అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి...

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు చేస్తుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ ప్రజలందరి తరపున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తరపున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ, తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీ కి తన శుభాకాంక్షలు తెలియజేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు ప్రారంభించుకోగలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ ను సైతం ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి కోల్ మూమెంట్ ఈడీ ఎస్డి.ఎం.సుభానీ లు పాల్గొనగా, నైనీ నుంచి సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా కంటి వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లైన్స్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,బిజెపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంభం వీరభద్రం ,సిపిఎం నాయకులు ఆలస్యం రవి, గ్రామ పెద్దలు ముత్తినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య ,ముత్తినేని వెంకటేశ్వరరావు, గార్లపాటి కాంతారావు ,వెచ్చ మంగపతి రావు,నెల్లూరి రమేష్, ఆలస్యం శంకర్, కంభం సత్యం , వైద్య సిబ్బంది డాక్టర్ రవిచంద్ర , నాగేశ్వరావు, గోపి ,చిన్న ,మమత ,మల్లిక, శబన,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .బిజెపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు వైద్య సిబ్బందికి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనేక మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు మేమేంటోళ్లను అందజేసినారు .

# ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యంతో సహపంక్తీ భోజనం

### కాంగ్రెస్ నాయకులు, అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణి లో భాగంగా ఈరోజు చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీ నెంబర్ తూము బిక్షం గారి ఇంట్లో వారితో కలిసి భోజనం చేసిన నాయకులు అధికారులు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూఈ సన్న బియ్యం లబ్ధిదారులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅంబటి మాట్లాడుతూసన్న బియ్యం పథకంతో పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు రావటంప్రారంభమైందని అన్నారు. సన్న బియ్యం రీసైకిలింగ్ పాల్పడొద్దు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఆర్ ఐ రఘు,చింతకాని ఎస్సై నాగుల్ మేరా, ఆర్ ఐ రఘు, ఏ ఎస్ ఐ లక్ష్మణరావు, మండల వైద్యాధికారి అల్తాఫ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు %౮% ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు తోటకూరి ప్రగతి,సట్టు వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనం చిన్నప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ రావు, మైనార్టీ నాయకులు ఎస్కే కాసిం, నాగిలిగొండ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, లచ్చగూడెం మాజీ సర్పంచ్ గొడుగు రమేష్, నాగులవంచ సొసైటీ నెంబర్ శ్రీనివాసరావు, తిమ్మినేనిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్,ఇటుకురాళ్ళ లెనిన్, బండి పూర్ణ చంద్రరావు, చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ నెంబర్స్ దేశబోయిన వెంకటేశ్వర్లు, కొమ్మిని రామారావు, పెద్దగౌండ్ల వెంకటనారాయణ, చెరుకుపల్లి రాంబాబు,బండి శ్రీను,లగడపాటి సాయి, శ్రీరాముల నాగేశ్వరరావు,వివిధ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు .

# జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్‌లో డబ్ల్యూ పిసి మాధవికి సిల్వర్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఆల్ ఇండియా రైఫిల్ షూటింగ్ లో నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న సి. హెచ్. మాధవి సిల్వర్ మెడల్ సాధించారు. 18వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ ( స్పోర్ట్స్ ) ఛాంపియన్ షిప్ - 2024 జాతీయస్థాయి పోటీలు మార్చ్ 24 నుంచి 29 వరకు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించారు. రైఫిల్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ నుంచి సి. హెచ్. మాధవి, ( డబ్ల్యూ పిసి 2377), ఏ ఆర్ హెడ్ క్వార్టర్ పాల్గొన్నారు. ఈ క్రీడల్లో మాధవి సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. సిల్వర్ మెడల్ సాధించిన మాధవిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా మెడల్, ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని, భవిష్యత్తులో ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ప్రాతినిధ్యం వహించి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ ( అడ్మిన్), తిరుపతి ( వెల్ఫేర్ ) తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో అంబంలో వ్యక్తి ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆర్థిక ఇబ్బందుల కారణంగా మానస్థాపం చెంది ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలంలోని అంబంలో మంగళవారం రాత్రి చోటుచేసుకోంది. వివరాలిలా ఉన్నాయి.జుక్కల్‌కు చెందిన జల్లివార్ నర్సింగ్అనే 38 సంవత్సరాలు గల వ్యక్తి గత 11సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం ఎడపల్లి మండలం అంబం గ్రామానికి వచ్చాడు.అతని భార్య, ఇద్దరు పిల్లలతో అంబంలో ఉంటున్నారు.అక్కడే ఓప్లాటు కొనుగోలు చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని, అలాగే పిల్లలు ఎదిగి పెద్దయ్యారని వారికి వివాహం జరిపించాలని ఆలోచించేవాడని ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అవడంతో మనస్తపం చెంది మంగళవారం కుటుంబ సభ్యులు బంధువుల ఫంక్షన్ కు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.బుధవారం కుటుంబీకులు వచ్చి చూడగా నర్సింగ్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడని దీనిపై మృతుని భార్య జల్లివార్ శోభరాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బాల్కొండ నియోజకవర్గ లబ్ధిదారులకు మంత్రి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం భీమ్ గల్ పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేశారు. ఆయా మండలాలకు చెందిన 867 మందికి ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల విలువ చేసే చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ద్వారా లబ్ది పొందేలా చూడాలని అధికారులకు సూచించారు. కాగా, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని, యోగా, వ్యాయామానికి తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయిస్తూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మంత్రి జూపల్లి హితవు పలికారు. అనవసర ఆడంబరాలకు పోయి వేడుకల పేరుతో కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిస్తూ డబ్బులను ఆదా చేసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# నిప్పంటుకొని 65 మామిడి చెట్లు, 200 టేక్ చెట్లు బూడిద

- తోటను పరిశీలించిన తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ నూతనకల్ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహడ్ గ్రామానికి చెందిన కొలిచెల్మ సోమలింగయ్య, శ్రీనివాస్, ఉపేందర్‌కు చెందిన మామిడి తోటకు పక్క రైతు ఆయన పత్తి కట్టెకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న వీరి మామిడి తోటకు అంటుకుని సుమారు 65 మామిడి చెట్లు, 200 టేకు చెట్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ కాలిన తోటను పరిశీలించిన తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య, డీసీసీ కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోను కునూరి సైదులు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య, గుండా సోమయ్య, లింగాల వెంకన్న, కొమ్మనబోయిన యాదగిరి, మరికంటి అశోక్ తదితరులు పరిశీలించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు మరియు ఆర్థిక విద్యుత్ ప్రాణాల శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన తురక లక్ష్మయ్య కు 60 వేల రూపాయలు చెక్కును ,తురక ఎంకమ్మకు 60 వేల రూపాయలు చెక్కును, మేకల సాయిబాబాకు 25 వేల రూపాయలు చెక్కును ,తురక నాగయ్యకు 45 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులనుమండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం లు అందజేసినారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అంబటి శాంతయ్య,బిజెపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగయ్య ,ముత్తినేని వెంకటేశ్వరరావు ,గార్లపాటి కాంతారావు , నెల్లూరు రమేష్, గురిజాల జయకుమార్, పడిశాల ప్రసాదు, ఆలస్యం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# బ్రాహ్మణపల్లిలో ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కాలనీవాసులతో గొడవల కారణంగా,తనను దూషించారనే ఆరోపణలతో ఓమహిళ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాలపడిన ఘటన ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకోంది.ఎస్సై వంశీకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బ్రాహ్మణపల్లికి చెందిన ఎర్రోళ్ల అనిత (35)అనే మహిళకు ఇంటిముందున్న కీర్మి సాయిలు,అతని భార్య రజినిలతో మధ్య మంగళవారం రాత్రి వివాదం చోటుచేసుకొంది.ఈ క్రమంలో కీర్మి సాయిలు రజినీలు అనితను దూషించడంతో మానసికంగా వ్యధ చెంది అవమానంగా భావించి ఇంట్లో ఎవరు లేని సమయంలో అనిత తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడిందని ఎస్సై తెలిపారు.అనిత అన్న బక్కోళ్ల శివశంకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
17-04-2025



## దురుసుగా ప్రవర్తిస్తున్న

# పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలి

- ఫార్మా కంపెనీ ద్వారా దుర్వాసన వాయు కాలుష్యానికి కారణం అవుతుంది!
- తహసిల్దార్, ఎంపీడీఓ లకు ఫిర్యాదు





టైమ్స్ ఆఫ్ వార్త, భిక్కనూరు :

మండలంలోని కాచాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోకుండా,దురుసుగా ప్రవర్తిస్తుందని, ఆమెపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ శివ ప్రసాద్,ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డిలకు బుధవారం ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి మహిపాల్, కామారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూరి గారి నర్సింలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. గ్రామంలోని ఏదైనా సమస్య విషయమై గ్రామపంచాయతీ సెక్రటరి ని తెలియజేసిన, ఆమె ప్రవర్తన వల్ల ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామం చుట్టూ ఉన్న పెద్ద కాలువ (మురికి కాలువ )ద్వారా దుర్వాసన వస్తుందని, దోమలు స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ మురికి కాల్వను పునర్ నిర్మించాలని లేఖలో పేర్కొన్నారు.భిక్కనర్ మండలం కాచపూర్ గ్రామ శివారులో ఉన్న ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ నుండి దుర్వాసన వెదజల్లడంతో వాయు కాలుష్యం ఎక్కువై, అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ఆగం రామకృష్ణయ్య, పాలమాకుల సంతోష్ గౌడ్ అనే వ్యక్తుల ఇండ్ల వద్ద ఉన్న సిమెంటు రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, దీంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు పడుతున్నామని తెలియజేశారు. గ్రామంలో చాలాచోట్ల నీటి లీకేజీలు ఉన్నాయి వాటిని పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్, మండల బిజెపి ఉపాధ్యక్షులు శంకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ సేవా సమితి సభ్యులు మర్రి స్వామి, మోహన్ గౌడ్, నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బియ్యం సరఫరాపై ప్రచారం అవాస్తవం

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాలతో ప్లాస్టిక్ బియ్యం సరఫరాపై జరుగుతున్న ప్రచారం అవాస్తవమని, అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ బుధవారం ప్రకటనలో తెలిపారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాలలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి పరిస్థితిని సృష్టించేందుకు కొంత మంది సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని తిలక్ నగర్ లో పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ఎక్స్ లలో వీడియోలు ప్రచారం చేశారని, ఈ విషయంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్పందించి తిలక్ నగర్ లో ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా జరగలేదని, అసత్య ప్రచారం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలను భయాందోళనలకు గురి చేసే అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వరంగల్ జరగబోయే కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం కావాలని పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి తేదీన వరంగల్లో జరగబోయే కెసిఆర్ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని వేములకొండ శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ ఆలయం నుండి తెలంగాణలో అతి పెద్ద అలయమైన యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామీ ఆలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా రెండవ రోజుకు చేరిన పాదయాత్రలో చౌటుప్పల్ మండల BRS పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ పాల్గొని BRSV మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ శాలువాతో సన్మానించి సంఘీభావం తెల్పడం జరిగింది. వారితో పాటు BRSY నారాయణపురం మండలం అధ్యక్షులు అడెపు సురేష్ కుమార్,BRSV నాయకులు నక్క సుదీర్, తరుణ్ నాయక్, శేఖర్ గంగాదేవి శివ, చుక్క స్వామి, శ్రీకాంత్, తదితరలున్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర

### బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాల నియంత్రణ, పరిశోధనలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ తమ ఇండ్లు, వ్యాపార సముదాయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం కాల్ టాక్స్ ఏరియాలో బుధవారం బెల్లంపల్లి 2 టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల వినియోగం, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వెంట ధృవీకరణ పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. అదేవిధంగా తమ పరిసరాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



రైస్ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నాగారం మండల కేంద్రం సూర్యాపేట జిల్లాలో గత మూడు నెలలుగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగింది. శిక్షణ తీసుకున్న 30 మహిళలందరికీ ఉచిత కుట్టు మిషన్లు మరియు శిక్షణ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార మండలం డిప్యూటీ తాసిల్దార్ షాహినా బేగం గారు, రంగు వెంకటేష్, బండి నరసింహ ,రైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఫౌండర్ మొగుళ్ళ అమరేందర్ గౌడ్ ,నరేష్ కుమార్ రెడ్డి , శ్వేత, సంస్థ కోఆర్డినేటర్ రమేష్, గ్రామ ప్రతి నిధులు కుట్టుమిషన్ మిషన్ శిక్షకురాలు శ్రీమతి దేశగాని శోభ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి మహిళ తను నేర్చుకున్న శిక్షణతో, ఉపాధి పెంచుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని, ప్రతి మహిళ తన కాళ్లమీద తాను నిలబడాలని, ప్రతి ఒక్కరూ మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలని కోరారు. రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేర్చుకున్న టువంటి మహిళలందరూ స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా నిలబడాలని, కుట్టు శిక్షణ లో ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకొని మరింత అభివృద్ధి చెందాలని మీయొక్క పిల్లలకు చక్కటి విద్య అందించి, మంచి భవిష్యత్తు అందజేయాలని కోరారు. సంస్థ నిర్వాహకులు మొగుళ్ళ అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ మా ఈ రైస్ సంస్థను 2009 లో ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలు నివసిస్తున్న అటువంటి పట్టణాలలో విద్య, జీవనోపాధి, వ్యవసాయం, వైద్యం , ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని అంతేకాకుండా ఇప్పటివరకు 599 మందికి కుట్టు మిషన్లు అందజేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలు మాట్లాడుతూ మాకు అందించినటువంటి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా నిలబడగల మని, మా సొంత కాళ్ళ మీద మేము నిలబడతామని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన రైస్ స్వచ్ఛంద సంస్థ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారికి గ్రామ పెద్దలు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీహర్ష డిగ్రీ కళాశాల వీడ్కోలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణం సమీపంలోని వేంపల్లి లోని మంచిర్యాల గార్డెన్ లో బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి చెందిన శ్రీహర్ష డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కళాశాల ఫస్ట్, సెకెండ్ ఇయర్ విద్యార్థులు ఇచ్చేటువంటి వీడ్కోలు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని, ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను అలరించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ, ముందుగా పోయిన సెమిస్టర్ లో తొమ్మిది పాయింట్లు దాటి పాయింట్లు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే విధంగా కళాశాలలోని మిగతా విద్యార్థులు సైతం పదికి పది పాయింట్లు తీసుకువచ్చి, కళాశాల పేరు ప్రఖ్యాతులు నిలబెట్టాలని ఆకాంక్షించారు. డిగ్రీ తర్వాత అనేక రకలైన సెట్ ఎగ్జామ్ లు ఉంటాయని, అందులో పాల్గొని, ఎవరికి నచ్చిన కోర్సులలో చేరి, ఉన్నత మార్గం వైపు నడవాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ లో సైతం చాలా రకాల ఉద్యోగాలు ఉన్నాయని, వాటిని సాధించడానికి అనునిత్యం కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఈ సమావేశంలో హుషారెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, ప్రిన్సిపల్ అనిత ఠాకూర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ లావణ్య, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేపట్టిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రంలో 2025-26 నూతన విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటూ, ఒక్కొక్క విద్యార్థి తల్లిదండ్రుల నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కరపత్రాలతో ఇంటింటికి క్యాంపెయిన్ ప్రచారం నిర్వహిస్తూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ, అడ్మిషన్లు చేసుకుంటున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలన్నారు. దీనిపై సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎంఈఓ లు స్పందించి, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా సోత్కు ఉదయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా సోత్కు ఉదయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉదయ్ కుమార్ కు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి హఫీజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్క సుదర్శన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, నాయకులు నేరువట్ల శ్రీనివాస్, మాయ తిరుపతి, చోటు లు పాల్గొన్నారు.

## చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా దామెర్ల సిద్దయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




తెలంగాణ చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా దామెర్ల సిద్దయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా చెస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ఎన్నికల పరిశీలకుడు, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ జనార్ధన్ రావు లు మాట్లాడుతూ, తెలంగాణ చెస్ అసోసియేషన్ ఆదేశానుసారం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా దామెర్ల సిద్దయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్ విష్ణువర్ధన్ రావు, డింగిరి కృష్ణకాంత్ ఆచార్య, ప్రధాన కార్యదర్శిగా ఈగ అన్వేష్, అదనపు కార్యదర్శిగా ఏ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా ఈ సమ్మిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా టి సుజన్ రెడ్డి, అదనపు సంయుక్త కార్యదర్శులుగా కే కుమార్, వోడపల్లి విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చేదం అనూష, కార్య నిర్వాహక కార్యదర్శిగా కొప్పుల సత్తయ్య, కాసార్ల తిరుపతి, జనగామ సతీష్ కుమార్ లు నియమితులయ్యారు. అనంతరం అసోసియేషన్ నూతన అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ, చెస్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా ఎంపిక పోటీల తోపాటు రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారుల ఎదుగుదలకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

TIMES OF VARTHA (17-04-2025)MAD_times of varha main (13-2).qxd 4/17/2025 7:41 AM Page 7



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
17-04-2025



## నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణం పనులు..!

- దుబ్బతోనే కల్వర్టుల నిర్మాణపు పనులు
- కాంట్రాక్టరుతో అధికారుల కుమ్మక్కు..!
- లోకల్ లీడర్ల హస్తం
- రూ.10 కోట్ల రూపాయల పనుల్లో హస్తం మారిన లక్షల రూపాయలు..!
- అవినీతిపై కలెక్టర్ వెంటనే దృష్టి సారించి కాంట్రాక్టర్ పై, అధికారులపై చర్యలు తీసుకోవాలి
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



వర్ధన్నపేట,16ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పరిధిలో రోడ్డు నిర్మాణ పనుల్లో లక్షలాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లంద నుంచి జగన్ తండా, చంద్రు తండా, రాంధాన్ తండా మీదుగా పర్వతగిరి వరకు సుమారు రూ.6 కోట్ల వ్యయం తో 7 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం చేపట్టారు. అలాగే, రూ.4 కోట్ల వ్యయంతో ఇల్లంద నుంచి జగ్గయ్యగూడెం వయా నందనం రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రెండు పనులు ఒకే కాంట్రాక్టర్ చేస్తున్నారు. ఈ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ఆరోపించారు. రోడ్ల నిర్మాణాల్లో కనీస నాణ్యత పాటించడం లేదని, కల్వర్టుల నిర్మాణంలో దుబ్బ వాడుతూ చేతులు దులిపేసుకుంటున్నారని ఓ ప్రకటనలో మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. దాదాపు రూ.10 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న ఈ రోడ్ల పనుల్లో అధికారులకు ముడుపులు ముట్టడం వల్లే కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారని గ్రామస్థులు సంబంధిత తండావాసులు విమర్శిస్తున్నారు. అన్నీ తెలిసినప్పటికీ ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు కూడా ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని స్థానికులు ప్రతిపక్ష పార్టీలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు సంబంధిత అధికారులను కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కె.ఆర్.దిలీప్ రాజ్

వర్ధన్నపేట,16ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముంజల అనిల్ గౌడ్ గీత కార్మికుడు ఇటీవల కాలంలో మరణించగా, బుధవారం వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఆర్. దిలీప్ రాజ్ నల్లబెల్లి గ్రామంలోని అనిల్ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాదిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కి గోపాల్, మరుపట్ల ప్రశాంత్, ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ బిర్రు యాకయ్య, కుమార్, వెంకన్న, సదానందం, కర్ర హరీష్ రెడ్డి, కత్తి సుధీర్, కట్కూరి రేవంత్, బాస్కెట్ ప్రణయ్, జట్టి యుగేందర్, రాకేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా ప్రతినిధులు జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

- ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలి
- ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తాం.
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశానికి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు వివిధ శాఖల అభివృద్ధి పనుల సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు , వాటి ఇంప్లిమెంటేషన్ , వాటిలో జరుగుతున్న కార్యక్రమాల మీద అవగాహన తీసుకోవడం జరిగింది. ఈ దిశ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నారు, అవి ప్రజలకు గ్రౌండింగ్ అయితున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసనసభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ఎక్కువగా అవగాహన ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ విషయాలను పార్లమెంట్లో సెంట్రల్ మినిస్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. కింద ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఏం చేస్తే బాగుంటది ఏ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంది అని తెలుసుకొని ఆ పథకానికి ఎక్కువ నిధులు కేంద్రం నుండి తేవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మూడురోజుల పాటు జైతాపూర్ రైల్వే గేటు మూసివేత...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జైతాపూర్ రైల్వే గేటును బుధవారం నుండి మూడు రోజుల పాటు తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.రైల్వే ట్రాక్ మారమ్మత్తులు, అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం నుండి మూసివేశారు. తిరిగి పనులు పూర్తయిన తర్వాత యధావిధిగా వాహనాల రాకపోకలు సాగించవచ్చన్నారు.. ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల గుండా రాకపోకలు సాగించాలని కోరారు.

## దేశ ప్రజల దృష్టి మళ్లించేందుకే సోనియా, రాహుల్ గాంధీపై ఈడి చార్జిషీట్

- వక్ఫ్ చట్టం పట్ల దేశవ్యాప్తంగా నిరసనల వెల్లువ
- జరగబోయే బీహార్ ఎన్నికల్లో బిజెపి ఆర్ఎస్ఎస్‌కు పట్టుకున్న ఓటమి భయం
- బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలుగా మారిన సిబిఐ, ఈడి, ఐటి, ఏ ఎన్ ఐ సంస్థలు
- ఏఐసిసి మాజీ కార్యదర్శి వి.హనుమంతరావు




టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

గత 11 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పట్ల పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాల ద్వయం ఓర్వలేక వారి అనుబంధ సంస్థ అయిన ఈ డి కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీదిగ్గజ నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఆ చార్జషీట్ వేయించడం పట్ల హైదరాబాదులోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు భారీ ధర్నా ను ఎఐసిసి మాజీ కార్యదర్శి వి హనుమంతరావు, టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునితరావులతో పాటు కాంగ్రెస్ పార్ట్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా ధర్నా లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేసారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలైన సి.బి.ఐ, ఈడి, ఐటి, ఈసి, ఏఎన్ఐ, సంస్థలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అనుబంధ సంస్థలుగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్లే కార్డులను ప్రదర్శిస్తూ, బిజెపికి హటావో దేశ్ కో బచావో.. నరేంద్ర మోడీ, అమీత్ షా తానాశాహి నహి చలేగి.. నహి చలేగి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో గత రెండు సంవత్సరాల క్రితం బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య లో భాగంగా ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రా, శ్యామ్ పెట్రోడ, సుమన్ దోబె వారిపై ఢిల్లీలోని ఈడి కోర్టులో దాఖలు చేయడం వారి అనైతికతకు నిదర్శనమని విమర్శి ంచారు. రెండు సంవత్సరాల క్రితం బిజెపి ప్రభుత్వం ప్రేరేపిత ఈ డి నమోదు చేసిన కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను గంటల తరబడి విచారించి ఏ చర్యలను చేపట్టలేని సంస్థలు ప్రస్తుత పరిస్థితులలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పై దేశవ్యాప్తంగా నీలి నీడలు కొనసాగుతున్న తరుణాన రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతిన్నారని వారన్నారు. దేశవ్యాప్తంగా బలమైన ప్రతిపక్ష పార్టీల నాయకులను ఈడిసిబిఐ పేర్లతో లొంగ తీసుకొని, ప్రభుత్వాలనుకుల్చి పబ్బం కట్టుకోవాలని చూస్తుందని హనుమంతరావు విమర్శిం చారు. కాంగ్రెస్ ఈడీ కేసులను చూసి భయపడే ప్రసక్తే లేదని, దేశవ్యాప్తంగా ప్రజా పోరాటానికి సిద్ధమవుతున్నామని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం విలువలు ఉన్న ప్రజాక్షేత్రంలో ప్రజల మన్ననలు పొందాలి తప్ప రాజ్యాంగ అనుబంధ సంస్థలైన ఈ డి, సి.బి.ఐ, ఈ సి, సంస్థలతో దాడులు జయించి క్షణిక సంతోషాన్ని పొందుతారే తప్ప ప్రజల నుండి ఎదురవుతున్న వ్యతిరేకత, నిరసన నుండి తప్పించుకోలేరని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు రాలు, పీజేఆర్ కూతురు విజయ రెడ్డి, రాష్ట్ర యువరాజ్ కమిటీ చైర్మన్ మెట్టు సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పిసిసి కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రఫీ యుద్దీన్ గౌరీ, ప్రముఖ న్యాయవాది ఎడమ బాలకృష్ణ, నాయకులు పూర శివకుమార్ పచ్చల జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా పోచంపల్లి చేనేతలు

- పోచంపల్లిలో తెలంగాణ ఐకానిక్ చేనేతలను ప్రదర్శించే సాంప్రదాయక గ్రాండ్ ఫ్యాషన్ షో
- చేనేత వారసత్వం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడం చేనేత, సాంస్కృతిక వైభవానికి ప్రతీక
- మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో తెలంగాణ చేనేత వారసత్వాన్ని, శతాబ్దాల నాటి వస్త్ర సంప్రదాయాలను హైలైట్ చేయడం లక్ష్యం
- రాష్ట్ర పర్యాటక కార్యదర్శి స్మితా సభర్వాల్



పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలుకుతున్న యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



పోచంపల్లిలో చేనేత వస్త్రాల ప్రత్యేకతను అడిగి తెలుసుకుంటున్న స్మిత సబర్వాల్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

చేనేత వారసత్వ సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడమే చేనేత, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని రాష్ట్ర పర్యటక కార్యదర్శి స్మితా సభర్వాల్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రం లోని తెలంగాణ చేనేత ఐకాన్ రాష్ట్ర పర్యాటక కార్యదర్శి స్మితా సబర్వాల్ సందర్శించారు ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పుష్పగుచ్చాలిచ్చే స్వాగతం పలికారు. జిల్లా పోచంపల్లి గ్రామానికి మే 15, 2025 నుండి హైదరాబాదులో జరగనున్న మిస్ వరల్డ్ ఫెస్టివల్ సన్నాహక కార్యక్రమాలను పర్యవేక్షించడానికి యు ఎన్ డబ్లుటి ఓ గుర్తింపు పొందిన, తెలంగాణ చేనేత ఐకాన్ పోచంపల్లి గ్రామనీ రాష్ట్ర పర్యాటక కార్యదర్శి స్మితా సభర్వాల్ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వస్త్రాలను, చేనేత వారసత్వాన్ని ప్రపంచ ప్రేక్షకుల కోసం ప్రదర్శించడానికి మిస్ వరల్డ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా (Experiential) ఎక్స్పరిమెంటల్ హ్యాండ్లూమ్ ఎట్ పోచంపల్లి విల్లేజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది సభర్వాల్ తెలిపారు. అందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిస్ వరల్డ్ పోటీదారులు తెలంగాణ చేనేత కళాత్మకతను పోచంపల్లిలో అనుభవపూర్వకంగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని పర్యాటక శాఖ గొప్పగా నిర్వహిస్తుందన్నారు. ఐకానిక్ చేనేతలను ప్రదర్శించే గ్రాండ్ ఫ్యాషన్ షో లో తెలంగాణ శతాబ్దాల నాటి వస్త్ర సంప్రదాయాలను, చేనేత కళాత్మకతను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకర్షణీయమైన తెలంగాణ జానపద సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి, వీటిలో డైనమిక్ "చిందు యక్షగానం" మనోహరమైన "మెటల్ కెన్నెరా", లయబద్ధమైన "రింజా" సంగీత ప్రదర్శనలు ఉండేలా తెలంగాణ పర్యాటక శాఖ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. "మిస్ వరల్డ్ పోటీదారులకు ఆతిథ్యం ఇవ్వడం, తెలంగాణ యొక్క ప్రత్యేకమైన చేనేత వారసత్వం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మన చేతివృత్తులవారి నైపుణ్యం, తెలంగాణ గుర్తింపు, సంప్రదాయాల వేడుకను ప్రపంచానికి చాటేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రపంచాన్ని పోచంపల్లికి స్వాగతించడానికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కళ, సంస్కృతి వారసత్వం కలిగి ఉన్న ఈ వేడుకలో పాల్గొనాలని మీడియా, టూరిజం స్టేక్ హోల్డర్లను కోరారు.



పోచంపల్లిలో మగ్గం నేస్తున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మిత సభర్వాల్